7

సాక్షి అనంతపురం

శనివారం । 24 । ఫిబ్రవరి । 2024



చీనీ టన్ను రూ.19 వేలు

అనంతపురం వ్యవసాయ మార్కెట్‌యార్డులో శుక్రవారం చీనీకాయలు టన్ను గరిష్ట ధర రూ.19 వేలు పలికాయి. మార్కెట్‌కు 90 టన్నుల చీనీకాయలు అమ్మకానికి వచ్చాయి.



టమాట కిలో రూ.13

కక్కలపల్లి మండీలో శుక్రవారం కిలో టమాట గరిష్ట ధర రూ.13 పలికింది. కనిష్టం రూ.4, సరాసరి రూ.8 ప్రకారం క్రయ విక్రయాలు జరిగాయి.

గరిష్టం/కనిష్టం 37.6°/17.1°

జిల్లా అంతటా శుక్రవారం ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. ఉదయం కొన్ని ప్రాంతాల్లో చలి ప్రభావం కనిపించింది. తూర్పు దిశగా గాలులు గంటకు 6 నుంచి 8 కిలోమీటర్ల వేగంతో వీచాయి.

న్యూస్‌రీల్

బూదేడు హెల్త్ క్లినిక్‌కు 'నాణ్యత' సర్టిఫికెట్



బూదేడు హెల్త్ క్లినిక్‌లో వైద్యసిబ్బంది

గార్లదిన్నె: నిర్వహణ, సేవల్లో మెరుగ్గా ఉన్న బూదేడు వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌కు కేంద్ర నాణ్యతా ప్రమాణాల సర్టిఫికెట్ మంజూరైంది. ఇందుకు సంబంధించిన వివరాలను గార్లదిన్నె పీహెచ్‌సీ వైద్యాధికారి గౌతమి శుక్రవారం మీడియాకు వెల్లడించారు. గత జనవరి నెలలో కేంద్ర నాణ్యతా ప్రమాణాల కమిటీ సభ్యులు బూదేడు హెల్త్ క్లినిక్‌ను తనిఖీ చేశారన్నారు. ప్రజలకు అందుతున్న సేవలతో పాటు రికార్డులు, ల్యాబ్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. 95 శాతం మేర సంతృప్తికరంగా ఉందని కేంద్ర కమిటీ సభ్యులు ప్రమాణాల సర్టిఫికెట్ మంజూరు చేశారన్నారు. ఏఎన్‌ఎం నారాయణమ్మ, హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్యను పీహెచ్‌సీ వైద్యాధికారి గౌతమి గౌతమి, డాక్టర్ దిలీప్‌కుమార్ అభినందించారు.

27న ఈపీఎఫ్‌ఓ 'నిధి ఆప్కే నికత్'

అనంతపురం సిటీ: ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్‌ఓ)కు చెందిన అనంతపురం జిల్లా ఖాతాదారుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27న 'నిధి ఆప్కే నికత్ 2.0' కార్యక్రమం తాడిపత్రిలోని అరబిందో సెంటినరీ స్కూల్, పంచవటి క్యాంపస్‌లో నిర్వహించనున్నారు. ఈ మేరకు కడప రీజనల్ కమిషనర్-1 కార్యాలయ అధికారులు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఒకవేళ ఆ రోజు ప్రభుత్వ సెలవు దినం అయితే మరుసటి రోజు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు అందులో పేర్కొన్నారు. ఇప్పటికే ఈపీఎఫ్‌ఓ సభ్యులుగా ఉన్న వారితో పాటు త్వరలో కొత్తగా సభ్యులుగా చేరనున్న వారికి అవగాహనతో పాటు సమస్యల పరిష్కారానికి ఇదొక వేదిక కానున్నట్లు వెల్లడించారు. ఆ రోజు తమ దృష్టికి వచ్చే సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వైద్య సేవల పరిశీలన



కరుట్లపల్లిలో సిబ్బందితో మాట్లాడుతున్న కేంద్ర కమిటీ సభ్యులు డాక్టర్ మురుగేషన్

కూడేరు: జాతీయ నాణ్యతా హామీ ప్రమాణాల కేంద్ర కమిటీ బృందం శుక్రవారం కరుట్లపల్లిలో పర్యటించింది. తొలుత వైద్య సేవల గురించి గ్రామస్తులతో ఆరా తీసింది. అనంతరం కమిటీ సభ్యులు డాక్టర్ సుమిత్రా, డాక్టర్ మురుగేషన్ వైఎస్సార్ విలేజ్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్, పరిసరాలతో పాటు సిబ్బంది, రోగులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. ఇక్కడ ఏయే రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారు.. గర్భిణులు, బాలింతలకు ఏ విధంగా టీకాలు వేస్తున్నారు.. కిశోర బాలికలకు ఎలాంటి వైద్యసేవలందిస్తున్నారు అని సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. రోగుల నమోదు రిజిష్టర్లను పరిశీలించారు. వైద్య సేవలు బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిశీలకులు స్టీఫెన్, డాక్టర్ సౌమ్యా రెడ్డి, సూపర్‌వైజర్ రవీంద్ర, ఎంఎల్‌హెచ్‌పీలు మాధవి, లోకేశ్వరి, హెల్త్ అసిస్టెంట్లు రాధిక, రమేష్ బాబు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ తీర్పులు శాశ్వతం



కేసులపై సూచనలు చేస్తున్న దృశ్యం

అనంతపురం: శాశ్వత లోక్ అదాలత్‌లో ఇచ్చే తీర్పులు శాశ్వతమని ప్రజా ప్రయోజనాల, శాశ్వత లోక్ అదాలత్ ధర్మాసనం చైర్మన్, న్యాయమూర్తి జి.శ్రీనివాసరావు అన్నారు. న్యాయ సేవా సదన్‌లో శాశ్వత లోక్ దాలత్‌లో ప్రజా ప్రయోజన కేసుల పరిష్కారంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ శాశ్వత లోక్‌అదాలత్ పని తీరును వివరిస్తూ, న్యాయ సేవా అధికార చట్టం కింద ప్రజా ప్రయోజనాల సేవల కేసుల్లో ప్రజా ప్రయోజన సేవల శాశ్వత లోక్ అదాలత్ తప్పనిసరిగా పరిష్కారం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఇటికె నల్లప్ప, పంచాయతీరాజ్, గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాగుకు సాయం



సేద్యం చేస్తున్న రైతన్న (ఫైల్)

రైతు సంక్షేమానికి పెద్దపీట

- బ్యాంకుల ద్వారా రూ.10,309 కోట్ల పంట రుణాలు
- పారిశ్రామిక రంగానికీ రూ.2,023 కోట్ల పంపిణీ
- టర్మ్, విద్య, గృహ నిర్మాణం, వ్యక్తిగత రుణాలకూ ప్రాధాన్యత
- రూ.15,687 కోట్లకు గాను రూ.15,933 కోట్ల రుణ వితరణ
- 2023-24లో వంద శాతం పైబిలుకు లక్ష్య సాధన



లీడ్ బ్యాంకు జిల్లా కార్యాలయం

అనంతపురం అగ్రికల్చర్: రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సర్కారుకు అనుగుణంగా బ్యాంకర్లు కూడా పంట రుణాల మంజూరులో పెద్దపీట వేస్తున్నారు. ఏటా రూ.13,500 ప్రకారం వైఎస్సార్ రైతు భరోసా, అలాగే ఏటా పెద్ద ఎత్తున ఇన్‌పుట్‌సబ్సిడీ, పంటల బీమా పరిహారం ఇస్తూ రైతుకు అడుగడుగునా సర్కారు భరోసా కల్పిస్తోంది. ఇంకోవైపు బ్యాంకర్ల ద్వారా రుణ వితరణలో సేద్యానికి పెద్ద పీట వేసేలా దిశానిర్దేశం చేస్తుండటంతో రైతుకు ఇతోధిక సాయం అందుతోంది.

గడువులోపే లక్ష్యం పూర్తి

ఏటా ఖరీఫ్, రబీ కింద బ్యాంకుల ద్వారా రైతు రుణాల రెన్యూవల్స్, కొత్తగా రుణాల పంపిణీకి ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో కూడా పంట రుణాలు అంచనాకు మించి పంపిణీ చేశారు. ఈ ఏడాది అన్ని రంగాలు, అన్ని వర్గాలకు బ్యాంకుల ద్వారా రూ.15,687 కోట్ల రుణాలు ఇవ్వాలని రుణ ప్రణాళిక కింద కార్యాచరణ రూపొందించారు. ఇంకా మార్చి 31 వరకు గడువు ఉన్నా... ఇప్పటికే వంద శాతానికి పైగా లక్ష్యం సాధించి రూ.15,933 కోట్ల రుణ వితరణ పూర్తి చేశారు. 32 ప్రిన్సిపల్ బ్యాంకులు వాటి పరిధిలో 285 బ్యాంకు శాఖలు జిల్లా వ్యాప్తంగా రైతులు, ఖాతాదారులకు సేవలు అందిస్తున్నాయి.

పంట రుణాలు రూ.10,309 కోట్లు

నాబార్డు, లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో తయారు చేసిన వార్షిక రుణ ప్రణాళికలో రైతుకు సంబంధించి పంట రుణాలు (క్రాప్ లోన్) రెన్యూవల్స్, కొత్త రుణాల పంపిణీకే అత్యధిక ప్రాధాన్యత కల్పించారు. ఖరీఫ్, రబీ కింద రూ.10,789 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యం పెట్టుకోగా.. ఇప్పటికే 96 శాతంతో రూ.10,309 కోట్లు ఇవ్వడం విశేషం. టర్మ్‌లోన్ల కింద అంచనాకు మించి రూ.382 కోట్ల వరకు ఇచ్చారు. ఇక మరో ప్రధానరంగమైన చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపన (ఎంఎస్‌ఎంఈ)కు రూ.2,023 కోట్ల రుణసదుపాయం కల్పించారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, విద్య, హౌసింగ్, వ్యక్తిగత రుణాలకు కూడా ప్రాధాన్యత ఇచ్చారు.

సాఫీగా పంట రుణం



నాకు గ్రామంలో మూడు ఎకరాల పొలం ఉంది. ఏటా వేరుశనగ పంట వేస్తున్నాను. గత ఖరీఫ్‌లో లక్ష్మణపల్లి కెనరా బ్యాంక్ శాఖలో పంట రుణం కింద రూ.1,19,000 మంజూరు చేశారు. సాగు సమయంలో పెట్టుబడికి ఇబ్బంది లేకుండా పంట రుణం ఉపయోగపడింది.

– బి.శేఖర్, రైతు, అయ్యగార్లపల్లి, శెట్టూరు మండలం

2023-24 వార్షిక రుణప్రణాళిక లక్ష్యం, సాధించిన ప్రగతి ఇలా...

రంగం	లక్ష్యం	సాధించిన ప్రగతి
ఖరీఫ్/రబీ పంట రుణాలు	రూ.10,789 కోట్లు	రూ.10,309 కోట్లు
అగ్రికల్చర్ టర్మ్‌లోన్లు	రూ.262.32 కోట్లు	రూ.381.54కోట్లు
పారిశ్రామిక రంగానికి	రూ.1,962 కోట్లు	రూ.2,023 కోట్లు
ఇతర ప్రాధాన్యత రంగాలకు	రూ.322.53 కోట్లు	రూ.360 కోట్లు
గృహ నిర్మాణం	రూ.541.62 కోట్లు	రూ.541.62 కోట్లు
వ్యక్తిగత రుణాలు	రూ.486.72 కోట్లు	రూ.564.87 కోట్లు
నాన్ ప్రయారిటీ సెక్టార్	రూ.1,323.28 కోట్లు	రూ.1,753.36 కోట్లు
మొత్తం	రూ.15,687.47 కోట్లు	రూ.15,933.39 కోట్లు

నాలుగు బ్యాంకులే కీలకం

32 ప్రిన్సిపల్ బ్యాంకులు, 285 బ్రాంచీలతో విస్తృత బ్యాంకింగ్ నెట్‌వర్క్ కలిగి ఉన్న అనంతపురం జిల్లాలో అన్ని బ్యాంకుల ద్వారా రూ.44,196 కోట్ల వ్యాపార లావాదేవీలు సాగిస్తున్నాయి. అందులో డిపాజిట్లు రూ.16,880.59 కోట్లు ఉండగా.. రూ.27,315.42 కోట్లు వివిధ రంగాలకు రుణాలు అందించారు. వీటిలో నాలుగు ప్రధాన బ్యాంకులు కీలకపాత్ర పోషిస్తున్నాయి. బ్యాంకుల విలీనం తర్వాత స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) 51 బ్రాంచీల కింద రూ.12,549 కోట్ల టర్నోవర్‌తో మొదటి స్థానంలో ఉండగా... తర్వాత 38 బ్రాంచీలతో కెనరా బ్యాంకు రూ.6,918 కోట్లు, 38 బ్రాంచీలతో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా రూ.6,514 కోట్లు, 65 బ్రాంచీలతో గ్రామీణ ప్రాంతాలతో సేవలందిస్తున్న ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు (ఏపీజీబీ) రూ.6,090 కోట్ల టర్నోవర్ కలిగి ఉన్నాయి. ఆ తర్వాత పలు ప్రభుత్వ, ప్రైవేట్, గ్రామీణ, సహకార బ్యాంకులు సేవలు అందిస్తున్నా... దాదాపు అన్నీ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నట్లు లీడ్‌బ్యాంకు జిల్లా మేనేజర్ (ఎల్‌డీఎం) సత్యరాజా తెలిపారు.

ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు



సీఈఓ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ గౌతమి

అనంతపురం అర్బన్: సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) ముఖేష్‌కుమార్ మీనాకు కలెక్టర్ గౌతమి తెలిపారు. సీఈఓ శుక్రవారం విజయవాడ నుంచి దరఖాస్తుల పరిష్కారం, ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. అనంతపురం కలెక్టరేట్ నుంచి కలెక్టర్‌తో పాటు డీఆర్‌ఓ జి.రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. జిల్లాలోని 2,313 పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టామని కలెక్టర్ గౌతమి ఈ సందర్భంగా సీఈఓకు వివరించారు. జేఎన్‌టీయూ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. ఎన్నికల విధుల కోసం పీఓల వివరాలను ఆన్‌లైన్ డేటా ఎంట్రీ పూర్తయ్యిందన్నారు. ఇతర అధికారుల నియామకం చేపట్టామన్నారు. జిల్లాలో ఆర్‌ఓ, ఈఆర్‌ఓలకు సంబంధించి ఖాళీలు లేవని తెలిపారు. దరఖాస్తులను పక్కాగా పరిశీలించి పరిష్కరిస్తున్నామన్నారు. ఓట్ల తొలగింపు (ఫారం-7) దరఖాస్తుల పరిష్కారానికి అనుమతి కోసం సీఈఓకు పంపించామని చెప్పారు. ఎన్నికల నిర్వహణ విషయంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనలు పక్కాగా అమలు చేస్తున్నామన్నారు. సమావేశంలో ఆర్డీఓలు శ్రీనివాసులురెడ్డి, ఈఆర్‌ఓ శిరీష, డిప్యూటీ కలెక్టర్ విశ్వనాథ్, సీపీఓ అశోక్‌కుమార్‌రెడ్డి, డీఐఓ రవిశంకర్, కో-ఆర్డినేషన్ విభాగం సూపరిటెండెంట్ రవికుమార్, ఎన్నికల విభాగం ఎస్‌ఏ శామ్యూల్ బెంజిమన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చౌదరి.. ఉక్కిరిబిక్కిరి!

- ఇంటా, బయటా ఇక్కట్లు
- సొంతపార్టీ నేతల నుంచే సెగ
- టికెట్ ఇవ్వొద్దని అధిష్టానాన్ని కోరుతున్న వైనం
- గతంలో చేసిన అవినీతి పాపాలు వెలికి తీస్తామంటున్న ప్రత్యర్థి వర్గం
- అర్బన్ నియోజకవర్గ టీడీపీలో గందరగోళ పరిస్థితి



సాక్షి ప్రతినిధి, అనంతపురం: అనంతపురం అర్బన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరిపై ఇంటా బయటా వ్యతిరేకత నెలకొంది. ఎట్టి పరిస్థితుల్లోనూ టికెట్ ఇవ్వొద్దని సొంత పార్టీ నేతలే అధిష్టానాన్ని కోరుతున్నారు. మరోవైపు ఎన్నికలకు సమాయత్తమయ్యేందుకు ప్రచారానికి శ్రీకారం చుడితే.. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది. దీంతో వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఉక్కిరిబిక్కిరవుతున్నారు.

ప్రశ్నలవర్షం..అసహనం

2019లో తెలుగుదేశం పార్టీ తరఫున అర్బన్ నియోజకవర్గంలో పోటీచేసి దారుణ ఓటమి పాలైన ప్రభాకర్ చౌదరి ఆ తర్వాత ప్రజల్లోకి వెళ్లిన దాఖలాలు లేవు. తాజాగా ఎన్నికలు దగ్గర పడటంతో ప్రచారానికి తెర తీశారు. ఇటీవల కొన్ని వార్డుల్లో ప్రచారం ప్రారంభించారు. 'ఎన్నికల్లో ఓడిపోయాక ఎప్పుడూ కనపడలేదు కదా, ఇప్పుడు ఎన్నికలు వచ్చాయని వస్తున్నారా' అని మహిళలు ప్రశ్నించడంతో చౌదరి నిశ్చేష్టులయ్యారు. సర్ది చెప్పాలని చూసినా ప్రశ్నిస్తూనే ఉండటంతో ఒకింత అసహనానికి గురయ్యారు. ఇదే అదునుగా.. ఒకవేళ చౌదరికి టికెట్ వచ్చినా పరిస్థితి ఆయనకు ఏ మాత్రమూ సానుకూలంగా లేదని టీడీపీ నేతలు చెబుతున్నారు.

అవినీతి వెలికి తీస్తాం

ప్రజల్లో ఎలాగూ వ్యతిరేకత ఉంది.. కనీసం పార్టీలోనైనా బావుందంటే అదీ లేదు. ఇప్పటికే ఆయన వ్యతిరేక వర్గం కత్తులు దూస్తోంది. మైనార్టీలు పూర్తిగా దూరమయ్యారు. ప్రభాకర్ చౌదరి మున్సిపల్ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అవినీతి చిట్టా బయటపెడతామని బలిజ సామాజిక వర్గానికి చెందిన నేతలు కొందరు హెచ్చరిస్తున్నారు. అర్బన్ నియోజకవర్గం ఆయన సొత్తేమీ కాదని, ఆయనకు టికెట్ ఇస్తే పార్టీ ఆనవాళ్లు కూడా మిగలవని అంటున్నారు. దీంతో ఇప్పుడు చౌదరి వర్గం తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటోంది. ఓవైపు జనసేన పొత్తులో టికెట్ పోతుందని కొందరు, సీటు టీడీపీకే వచ్చినా చౌదరికి టికెట్ వద్దని మరికొందరు అంటున్నారు. దీంతో చౌదరి పరిస్థితి రెంటికీ చెడ్డ రేవడిలా మారింది.

నేడు తలారిచెరువులో 'అగ్గిపాడు'

తాడిపత్రి: కంప్యూటర్ యుగంలోనూ పూర్వీకుల ఆచారాన్ని పాటిస్తూ వస్తున్న తాడిపత్రి మండలం తలారిచెరువు గ్రామస్తులు మాఘ పౌర్ణమిని పురస్కరించుకుని శనివారం అగ్గిపాడు ఆచారాన్ని పాటించనున్నారు. పసిపిల్లల మొదలు పండు ముసలి వరకూ పశువులు, కోళ్లతో సహా గ్రామం వదిలి సమీపంలోని హాజీవలి దర్గాకు చేరుకుంటారు. 24 గంటల పాటు గ్రామంలోని ఏ ఇంట్లోనూ పొయ్యి వెలిగించరు. ఆఖరికి ఆటోలు, ఆర్టీసీ బస్సులను సైతం గ్రామంలోకి అనుమతించరు. కొత్త వ్యక్తులెవరూ గ్రామంలోకి ప్రవేశించకుండా స్థానికులే కాపలా ఉంటారు.

మహాపాతకం నుంచి బయటపడేందుకు..

తలారిచెరువు గ్రామస్తులు పాటిస్తున్న ఈ వింత ఆచారం వెనుక ఓ కథ ప్రచారంలో ఉంది. 400 ఏళ్ల క్రితం దొంగతనానికి వచ్చిన ఓ బ్రాహ్మణుడిని గ్రామస్తులు పట్టుకుని చితకబాదడంతో చనిపోయాడు. అప్పటి నుంచి గ్రామంలో ఎవరికీ సంతాన భాగ్యం లేకుండా పోయింది. కరువు కాటకాలతో గ్రామస్తులు విలవిలలాడేవారు. దీంతో ప్రజలందరూ ఓ పండితుడి వద్దకెళ్లి తమ గోడు విన్నవించుకుంటే బ్రాహ్మణ హత్య మహాపాతకం నుంచి గ్రామం సుభిక్షంగా ఉండేందుకు అగ్గిపాడు ఆచారం పాటించాలని సూచిస్తాడు. మాఘ పౌర్ణమి రోజు ఊరంతా ఖాళీ చేసి దగ్గరలోని దర్గాలో నిద్ర చేసి.. మరుసటి రోజు వంటావార్పు చేసుకుని సాయంత్రం ఇంటికి చేరుకోవాలని వివరిస్తాడు. దీంతో అప్పటి నుంచి ఆ గ్రామ ప్రజలంతా ఈ ఆచారాన్ని పాటిస్తూ వస్తున్నారు. ఇలా చేయడం వల్ల తమకెలాంటి కష్టాలు రావని ఇప్పటికీ అక్కడి వారు విశ్వసిస్తున్నారు.

'గ్రూప్-2' పకడ్బందీగా నిర్వహించాలి

- పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి
- పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయండి
- అభ్యర్థుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడపాలి
- అధికారులకు కలెక్టర్ గౌతమి ఆదేశం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమి

అనంతపురం అర్బన్: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో ఈ నెల 25న జరగనున్న గ్రూప్-2 పరీక్ష అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ గౌతమి అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణపై కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో నగర పాలక కమిషనర్ మేఘ స్వరూప్, డీఆర్‌ఓ రామకృష్ణారెడ్డి, ఏపీపీఎస్సీ డిప్యూటీ సెక్రెటరీ డి.అపరంజి, సెక్షన్ అధికారులు నవజ్యోతి, జె.యశోదతో కలిసి రూట్ అధికారులు, లైజన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 111 కేంద్రాలో 25వ తేదీ ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరగనున్న పరీక్షకు 32,391 మంది అభ్యర్థులు హాజరుకానున్నారన్నారు. పరీక్ష నిర్వహణకు 38 మంది సీనియర్ జిల్లాస్థాయి అధికారులను రూట్ అధికారులుగా, 111 మంది మండలస్థాయి అధికారులను లైజన్ అధికారులు నియమించామన్నారు. బాధ్యతలను అధికారులు జాగ్రత్తగా నిర్వర్తించాలని ఆదేశించారు.

పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి

పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాల వద్ద మౌలిక వసతులు, ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం తలెత్తకూడదన్నారు. అభ్యర్థుల సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. తప్పిదాలకు తావివ్వకుండా అప్రమత్తంగా ఉంటూ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.

గంట ముందే చేరుకోవాలి

అభ్యర్థులు నిర్దేశించిన పరీక్ష సమయం కంటే గంట ముందే కేంద్రాల వద్దకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోరని స్పష్టం చేశారు. అభ్యర్థులు తమ హాల్‌టికెట్‌తో పాటు ఏదేని గుర్తింపు కార్డు (ఆధార్, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ, పాన్ కార్డు, తదితర) వెంట తెచ్చుకోవాలని సూచించారు.

శ్వేత గజవాహనంపై శ్రీవారు



బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని కొండమీద రాయుని బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం రాత్రి శ్రీవారిని శ్వేత గజ వాహనంపై ఊరేగించారు. శ్రీవారు, భూదేవి, శ్రీదేవి విగ్రహాలను అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి, పూజలు చేశారు. పురవీధుల గుండా సాగిన ఊరేగింపులో భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

నేడు రథోత్సవం

బుక్కరాయసముద్రం కొండ మీదరాయుని బ్రహ్మోత్సవాల్లో శనివారం బ్రహ్మ రథోత్సవం జరగనుంది. తెల్లవారుజామున 4 గంటలకు లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో శ్రీవారు, భూదేవి, శ్రీదేవికి కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటలకు పుర వీధులలో శ్రీవారు, భూదేవి, శ్రీదేవిని సూర్య ప్రభ వాహనంపై పుర వీధులలో ఊరేగించనున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు కొండ మీద రాయుని రథోత్సవం నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు.

దళారుల బెడద తప్పించేందుకే రైతుబజార్

- పండించిన పంటను సొంతంగా అమ్ముకునే వెసులుబాటు
- రైతుబజార్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వైవీఆర్, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

గుంతకల్లు రూరల్: దళారుల నుంచి రైతులకు విముక్తి కల్పించడమే లక్ష్యంగా వైఎస్సార్ రైతు బజార్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు. పండించిన పంటలను గిట్టుబాటు ధరకు రైతులే విక్రయించుకునేలా ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుందని వివరించారు. గుంతకల్లు మార్కెట్ యార్డులో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు బజార్‌ను శుక్రవారం వారు ప్రారంభించారు. అనంతరం మార్కెట్‌యార్డు చైర్మన్ ఎస్వీఆర్ మోహన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో రెండవ రైతుబజార్‌ను గుంతకల్లులో ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. రైతుబజార్‌లో 16 స్టాల్స్‌తోపాటు 7 గదులు నిర్మించారని, రైతులు పండించిన పంటను దళారుల ప్రమేయం లేకుండా రైతు బజార్ ద్వారా విక్రయించుకోవచ్చని చెప్పారు. ఇందుకు ఎటువంటి రుసుమూ చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి రైతు సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ వస్తున్నారన్నారు. గ్రామాల్లోనే రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు మండల కేంద్రాల చుట్టూ తిరిగే పని లేకుండా అన్ని రకాల సేవలు అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు, వ్యవసాయ పనిముట్లు తదితర అన్ని రకాల సేవలు ఆర్‌బీకే ద్వారా అందజేస్తున్నామన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో పంటలు దెబ్బతిన్న ప్రతిసారీ ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమాను అందించి సకాలంలో రైతులను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీదేనన్నారు. ప్రజల కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం శ్రమిస్తున్న జగనన్నకు అండగా నిలవాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించి మరోసారి వైఎస్ జగన్‌ను సీఎంగా చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ కదిరప్ప, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పాండురంగారావు, సెక్రెటరీ నారాయణస్వామి, సింగిల్‌విండో అధ్యక్షుడు సుంకిరెడ్డి, మండల కన్వీనర్ మోహన్‌రావు, కో ఆప్షన్ సభ్యుడు సిపాయి బాషా, ఎంపీటీసీ వెంకటరెడ్డి, చిదంబర నాయుడు, మార్కెట్ యార్డు డైరెక్టర్లు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

27న మత్స్యకార సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

అనంతపురం అగ్రికల్చర్: జిల్లా మత్స్య సహకార సంఘం నూతన పాలకవర్గం ఎంపిక ఈ నెల 27న నిర్వహించనున్నారు. ఈ మేరకు ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (ఎఫ్‌డీఓ) డి.ఫక్కీరప్ప శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి జిల్లా పరిధిలో 75 మంది మత్స్య సహకార సంఘం అధ్యక్షులకు ఎన్నికల్లో పాల్గొనేందుకు అర్హత ఉంది. జిల్లా మత్స్యశాఖ డీడీ కార్యాలయ ఆవరణలో ఈ నెల 27న ఉదయం 9 నుంచి 11 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి చేతులెత్తే పద్ధతిలో 11 మంది డైరెక్టర్లను ఎంపిక చేస్తారు.

10 గడ్డివాములు దగ్ధం

రాయదుర్గంటౌన్: డి.హీరేహాళ్ మండలం చెర్లోపల్లిలో శుక్రవారం ఉదయం చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో 10 గడ్డి వాములు దగ్ధమయ్యాయి. రైతులు అంజినయ్య, బుట్టప్ప, ఎర్రిస్వామి, సిద్దప్ప, సుంకన్న గ్రామ శివారులో గడ్డివాములు ఏర్పాటు చేశారు. శుక్రవారం ఉదయం మంటలు ఎగిసి పడుతుండడం గమనించిన స్థానికులు అక్కడకు చేరుకుని మంటలు అదుపు చేశారు. ఈ లోపు 10 గడ్డి వాములు దగ్ధమయ్యాయి. రూ.4 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆ గ్రామానికి చేరుకుని బాధితులకు ధైర్యం చెప్పారు.

నీరు పుష్కలం.. 'ఎల్లో' విష ప్రచారం

- పీఏబీఆర్‌లో సమృద్ధిగా నీటి నిల్వ
- ప్రస్తుత నీటి నిల్వ 1.73 టీఎంసీలు
- వేసవిలో నీటి సమస్య ఉండదంటున్న అధికారులు
- నీటిమట్టం తగ్గిందంటూ ఎల్లో మీడియాలో తప్పుడు ప్రచారం


పీఏబీఆర్‌లో నిల్వ ఉన్న నీరు

అనంతపురం కార్పొరేషన్: ఎన్నికల హడావుడి మొదలవడంతో ఎల్లో మీడియా అసత్య కథనాలకు తెరలేపుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది. పెన్నహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (పీఏబీఆర్)లో నీటి మట్టం తగ్గిందని, నగర వాసుల గొంతెండుతున్నా.. స్థానిక ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి పట్టించుకోవడం లేదంటూ గందరగోళం నెలకొనేలా ఎల్లో మీడియా ప్రచురించిన అసత్య కథనంపై అధికారులు మండిపడుతున్నారు. ఈ వేసవిలో నీటి సమస్య తలెత్తే అవకాశమే లేదని స్పష్టం చేస్తున్నారు. పీఏబీఆర్‌లో నీటి మట్టం తగ్గిపోయిందంటూ ప్రజలను ఆందోళనకు గురిచేసిన ఎల్లో మీడియా తప్పుడు కథనంపై 'సాక్షి' ఫ్యాక్ట్ చెక్.

సమృద్ధిగా నీటి నిల్వ

ప్రస్తుతం పీఏబీఆర్‌లో 1.68 టీఎంసీల నీరు నిల్వ ఉంది. అనంతపురం నగరం, శ్రీరామరెడ్డి, సత్యసాయి, ఉరవకొండ తాగునీటి ప్రాజెక్ట్‌లకు సెప్టెంబర్ వరకూ నీటి సరఫరా చేసేందుకు అవకాశం ఉంది. అనంతపురం అర్బన్‌కు సంబంధించి పీఏబీఆర్ నుంచి రోజూ 50 ఎంఎల్‌డీ (మిలియన్స్ లీటర్ ఫర్ డే) నీరు ముద్దలాపురం ఫిల్ట్రేషన్ పాయింట్‌కు సరఫరా అవుతుంది. అక్కడ శుద్ధి చేసిన అనంతరం రోజూ నగరానికి 48 ఎంఎల్‌డీ నీటి సరఫరా జరుగుతోంది. అనంతపురం నగరానికి ఈ ఏడాది ఆగస్టు వరకూ 0.5 టీఎంసీల నీరు మాత్రమే అవసరం. వర్షాలు ఆలస్యమైనా ఈ ఏడాది సెప్టెంబర్ వరకూ రిజర్వాయర్‌లో నీటి నిల్వ పుష్కలంగా ఉంటుందని, ఈ విషయంగా ఎలాంటి ఆందోళన చెందాల్సిన పని లేదని అధికారులు అంటున్నారు.

జాప్యానికి కారణం ఇదే

పీఏబీఆర్ పంపింగ్ స్టేషన్‌లో ఉన్న మూడు మోటార్లలో (500 హెచ్‌పీ హెటిన్షన్ మోటార్) ఈ ఏడాది జనవరి 22న ఒకటి, ఈ నెల 2న మరో మోటార్ కాలిపోయాయి. కొన్ని రోజుల వ్యవధిలోనే రెండు మోటార్లు కాలిపోవడంతో నీటి పంపింగ్‌కు సమస్య ఏర్పడింది. ఓ మోటార్‌ను ఈ నెల 17న బెంగళూరులో మరమ్మతు చేయించి నీటి సరఫరా అందించేలా నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకున్నారు. మరో మోటార్ మరమ్మతు పనులు జరుగుతున్నాయి. మార్చి 10వ తేదీ లోపు ఆ మోటార్‌ను అధికారులు అందుబాటులోకి తీసుకురానున్నారు. దీంతో పాటు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.80 కోట్లు వెచ్చించి 760 హెచ్‌పీ సామర్థ్యమున్న నూతన మోటార్ కొనుగోలుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.


క్షేత్రస్థాయిలో నీటి సరఫరాను పరిశీలిస్తున్న నగరపాలక సంస్థ ఎస్ఈ రామమోహన్‌రెడ్డి

ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ

నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ అధికారులకు ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలోనే నగరపాలక సంస్థ ఎస్ఈ రామమోహన్‌రెడ్డి బృందం హుటాహుటిన బెంగళూరుకు మోటారు తీసుకెళ్లి మరమ్మతు చేయించి తీసుకువచ్చారు. నీటి సరఫరాలో అంతరాయం నెలకొన్న సమయంలో నగరంలోని వివిధ డివిజన్లలో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయించారు.

నీటి సరఫరా యథాతథం

మరమ్మతు చేయించిన మోటారును బిగించిన తర్వాత ప్రస్తుతం 46 ఎంఎల్‌డీ నీటి సరఫరా కొనసాగుతోంది. నగరంలోని 29 ఈఎల్ఎస్ఆర్ ట్యాంకుల ద్వారా నీటి సరఫరా సజావుగా సాగుతోంది. నీటి సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా ఉండేందుకు పాలకవర్గం, నగరపాలక సంస్థ ఇంజినీర్లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పర్యవేక్షిస్తున్నారు.

అనంతపురం నగరంలో మొత్తం డివిజన్లు	50
సచివాలయాలు	74
మొత్తం నీటి ట్యాంకులు	29
రోజూ పీఏబీఆర్ నుంచి జరిగే నీటి సరఫరా	50 ఎంఎల్‌డీ
ఇందులో నగరానికి అందుతున్న నీరు	48 ఎంఎల్‌డీ
ప్రస్తుత సరఫరా అవుతున్న నీరు	46 ఎంఎల్‌డీ

మోటార్ల రిపేరీతోనే సమస్య



పీఏబీఆర్ తాగునీటి పథకానికి సంబంధించి పంపింగ్ మోటార్లు మరమ్మతుకు లోనై నీటి సరఫరాకు తాత్కాలిక అంతరాయం ఏర్పడింది. అంతేకానీ పీఏబీఆర్‌లో నీటి నిల్వలు తగ్గాయనడం అవాస్తవం. నీటి సరఫరాకు చర్యలు తీసుకోవడం లేదంటూ ఎల్లో మీడియా పిచ్చిరాతలు మానుకోవాలి. నీటి సరఫరాకు శాశ్వత పరిష్కారం చూపేలా అన్ని చర్యలూ తీసుకున్నాం. రూ.వేల కోట్లతో సంక్షేమం, అభివృద్ధి అందించిన ఘనత మా ప్రభుత్వానిది. ప్రజలకు రెట్టింపు మేలు చేయడమే లక్ష్యంగా అధికారులను సమన్వయం చేసుకుని పనిచేస్తున్నాం.

– అనంత వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే, అనంతపురం

బొలెరో బోల్తా – 17 మందికి గాయాలు

యాడికి: బొలెరో బోల్తాపడిన ఘటనలో 17 మంది గాయపడ్డారు. వీరిలో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు... పశ్చిమ బెంగాల్‌కు చెందిన 18 మంది బతుకు తెరువు కోసం తాడిపత్రికి వలస వచ్చి యాడికి మండలంలో అరటికాయల లోడింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం ఉదయం అరటి లోడింగ్‌కు ఉపయోగించే అట్టముక్కలను బొలెరో వాహనంలో వేసుకుని రాయలచెరువుకు ప్రయాణమయ్యారు. గ్రామ శివారులోని కేజీబీవీ వద్దకు చేరుకోగానే వాహనం టైర్ పేలి బోల్తాపడింది. ఘటనలో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. మరో 11 మంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను 108 అంబులెన్స్ ద్వారా తాడిపత్రిలోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం ఆరుగురిని అనంతపురానికి తీసుకెళ్లారు.

గంజాయి ముఠా అరెస్ట్

- గుంతకల్లు వన్‌టౌన్ పోలీసులకు పట్టుబడిన ఏడుగురు
- 6.5 కిలోల గంజాయి స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్పీ అన్బురాజన్

అనంతపురం: జిల్లాలో మరో గంజాయి ముఠా గుట్టు రట్టు అయింది. గంజాయి విక్రయిస్తున్న ఏడుగురిని శుక్రవారం గుంతకల్లు పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి 6.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వివరాలను ఎస్పీ అన్బురాజన్ వెల్లడించారు. గుంతకల్లులోని షికారీ కాలనీకి చెందిన నాగు, షికారి మంజుల, బుక్కరాయసముద్రం మండలం రాఘవేంద్ర కాలనీకి చెందిన నిస్సార్ అహమ్మద్, అనంతపురం రూరల్ మండలం తాటిచెర్ల గ్రామానికి చెందిన మేకల ప్రసాద్, కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం రచ్చుమర్రికి చెందిన నరసప్ప, కోసిగి మండలం పల్లెపాడుకి చెందిన ఎర్రతోట లక్ష్మన్న, పోయింటి ఈరన్న ముఠాగా ఏర్పడి గంజాయి విక్రయాలకు తెరలేపారు. ముఠాలోని ఎర్రతోట లక్ష్మన్న, పోయింటి ఈరన్న నుంచి షికారి నాగు, నరసప్ప, నిస్సార్ అహమ్మద్, మేకల ప్రసాద్, షికారి మంజుల గంజాయి కొనుగోలు చేసేవారు. కిలో రూ.11వేలతో కొనుగోలు చేసి 300 ప్యాకెట్లుగా మార్చి ఒక్కో ప్యాకెట్‌ను రూ.150 చొప్పున విక్రయాలు చేసేవారు. గుంతకల్లు, అనంతపురం, బుక్కరాయసముద్రం, గుత్తి, తదితర ప్రాంతాల్లో వీరు గంజాయి విక్రయించి సొమ్ము చేసుకునేవారు. ఈ నేపథ్యంలో జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా వేసిన ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు గుంతకల్లు డీఎస్పీ శివ భాస్కరరెడ్డి పర్యవేక్షణలో గుంతకల్లు వన్‌టౌన్ సీఐ రామసుబ్బయ్య, సిబ్బంది మూర్తి, లక్ష్మీనారాయణ, శివ, రమేష్ ప్రత్యేక బృందంగా ఏర్పడి విస్తృత తనిఖీలు చేపట్టారు. శుక్రవారం ఉదయం గుంతకల్లు షికారి కాలనీ సమీపంలో అనుమానాస్పదంగా తచ్చాడుతున్న షికారి నాగు, నరసప్ప, నిస్సార్ అహమ్మద్, మేకల ప్రసాద్, షికారి మంజులను అదుపులోకి తీసుకుని విచారణ చేయడంతో గంజాయి అంశం వెలుగు చూసింది. వారి నుంచి సమాచారం రాబట్టుకుని గుంతకల్లులోని ఆలూరి రోడ్డులో ఎర్రతోట లక్ష్మన్న, పోయింటి ఈరన్నను అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం నిందితులపై కేసు నమోదు చేసి, 6.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి ముఠా అరెస్ట్‌లో చొరవ చూపిన సీఐ రామసుబ్బయ్య, సిబ్బంది బృందాన్ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

గజవాహనంపై శ్రీవారు


అలంకరణలో స్వామి వారు

గుత్తి రూరల్: తొండపాడు బొలికొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆరో రోజు రాత్రి స్వామివారు గజ వాహనంపై సంచరిస్తూ భక్తులను మురిపించారు. పోతనామాత్యుడు రచించిన శ్రీమద్భాగవతంలోని గజేంద్రమోక్ష ఘట్టాన్ని తలపింపజేస్తూ ఊరేగింపు సాగింది. ఆపదలో ఉన్న భక్తులను ఆదుకునేందుకు తానెప్పుడూ సిద్ధమేనంటూ సర్వాలంకార భూషితుడైన స్వామి వారు భక్తులను పరవశులను చేశారు. అంతకు ముందు ఉదయం నుంచే ఆలయంలో ప్రధాన అర్చకులు పలుకూరి రవికుమార్, లిఖిల్‌వర్మ, ఉదయ్‌కుమార్, నవీన్‌కుమార్, చేతన్‌వర్మ ఆధ్వర్యంలో విశేష పూజలు పెద్ద ఎత్తున జరిగాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రంగనాథుడి రథోత్సవం ఉంటుంది ఆలయ ఈఓ దేవదాసు తెలిపారు. సాయంత్రం 4 గంటలకు ప్రారంభమయ్యే రథోత్సవానికి ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

అబ్బురపరిచిన ఆవిష్కరణలు

- రూపకర్తలను అభినందించిన న్యాక్ పీర్ కమిటీ సభ్యులు

అనంతపురం: జేఎన్‌టీయూ (ఏ)లో విద్యార్థుల నూతన ఆవిష్కరణలు అబ్బురపరిచాయి. న్యాక్ పీర్ కమిటీ పర్యటన నేపథ్యంలో తమ ఆవిష్కరణలను శుక్రవారం విద్యార్థులు ప్రదర్శించారు. ప్రతి ఆవిష్కరణనూ న్యాక్ పీర్ కమిటీ సభ్యులు ఆసక్తిగా పరిశీలించారు. ప్రధానంగా ఎలాంటి కోడింగ్ లేకున్నా ఉపాధ్యాయుడి తరహాలో పిల్లలకు పాఠాలు చెప్పే ఆర్టిఫిషియల్ న్యూరల్ నెట్‌వర్క్ ప్రాజెక్ట్‌ను పరిశీలించి రూపకర్తలైన విద్యార్థులు బి. గీతాంజలి, పి. ధన్య, టీఎస్ సౌమ్య, సి.సోఫియాను అభినందించారు. ఈ ఆవిష్కరణకు యూకే పేటెంట్ దక్కించుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. అలాగే అత్యంత శక్తివంతమైన కాస్మిక్ కిరణాలను గుర్తించే పరికరాన్ని మేథమేటిక్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.శైలాకుమారి, ఆర్.రాఘవేంద్ర ప్రదర్శించారు. ఈ ఆవిష్కరణనూ న్యాక్ పీర్ కమిటీ పరిశీలించి ప్రశంసించింది.


ఎలాంటి కోడింగ్ లేకుండానే పాఠాలు చెప్పే పరికరాన్ని పరిశీలిస్తున్న న్యాక్ పీర్ కమిటీ సభ్యులు

నేటితో ముగియనున్న పర్యటన

జేఎన్‌టీయూ (ఏ)లో రెండు రోజులుగా పర్యటిస్తున్న న్యాక్ పీర్ కమిటీ సభ్యులు శుక్రవారం ప్రొఫెసర్లు, బోధనేతర ఉద్యోగులు, ఉన్నత స్థాయిలో ఉన్న పూర్వ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమయ్యారు. వర్సిటీ పరిధిలో చదువుతున్న విద్యార్థులు, కోర్సు పూర్తయ్యాక ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందిన వారి శాతం, స్వయం ఉపాధి పొందుతున్న వారి వివరాలను ఆరా తీశారు. న్యాక్ పీర్ కమిటీ సభ్యుల పరిశీలన శనివారంతో ముగియనుంది. లోటుపాట్లను వర్సిటీ ఉన్నతాధికారులకు న్యాక్ పీర్ కమిటీ వివరించనుంది. ఇదే సందర్భంగా వర్సిటీలో చేపట్టిన అభివృద్ధి, చేయాల్సిన అంశాలపై సమీక్షించనున్నారు. అనంతరం న్యాక్ పీర్ కమిటీ సభ్యులు సూచించిన సిఫార్సులకు అనుగుణంగా త్వరలో గ్రేడింగ్ దక్కనుంది.

25న ప్రైవేట్ టీచర్లకు 'ఎన్‌రిచ్‌మెంట్'

అనంతపురం ఎడ్యుకేషన్: నర్సరీ నుంచి విద్యార్థులకు బోధనా పద్ధతులపై ప్రైవేట్ పాఠశాలల టీచర్లకు అవగాహన కల్పించేందుకు 'ఆంధ్రప్రదేశ్ అన్‌ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (అపుస్మా) ఆధ్వర్యంలో ఈ నెల 25న 'ఎన్‌రిచ్‌మెంట్' పేరుతో సదస్సు ఏర్పాటు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను శుక్రవారం అనంతపురంలోని అపుస్మా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కుసుమ పుల్లారెడ్డి వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 1,200 మంది ప్రైవేట్ పాఠశాలల టీచర్లకు అనంతపురం లోని గుత్తిరోడ్డు శ్రీ-7 కన్వెన్షన్ హాలులో 'ఎన్‌రిచ్‌మెంట్' కార్యక్రమం ఉంటుందన్నారు. విశాఖపట్నానికి చెందిన రాము నాయుడు, వాణిశ్రీ ముఖ్య అతిథులుగా హాజరై బోధన పద్ధతులపై అవగాహన కల్పిస్తారన్నారు.

చీనీ చెట్లు కాల్చివేత


కాలిపోయిన చీనీ చెట్లు

నార్పల: గుర్తు తెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా నిప్పు రాజేయడంతో చీనీ తోట కాలి బూడిదైంది. పోలీసులు తెలిపిన మేరకు... నార్పలకు చెందిన రైతు చిలమకూరి కాటమయ్య తనకున్న 2.40 ఎకరాల్లో ఎనిమిదేళ్ల క్రితం చీనీ మొక్కలు నాటి సంరక్షిస్తూ వచ్చారు. మూడేళ్లుగా పంట చేతికి వస్తోంది. మరో పది రోజుల్లో చీనీ కాయలు కోసి మార్కెట్‌కు తరలించేందుకు రైతు సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో దుండగులు తోటలోకి చొరబడి చెట్లకు నిప్పు పెట్టారు. మంటలు ఎగిసి పడుతుండడం గమనించిన స్థానికులు అక్కడకు చేరుకుని అదుపు చేశారు. అప్పటికే దాదాపు 100 చెట్లు కాలి బూడిదయ్యాయి. బాధిత రైతు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

వలంటీర్లే జగనన్న సైన్యం



వలంటీర్లకు పురస్కారాలు అందజేస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



కార్యక్రమానికి హాజరైన వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు

- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం కార్పొరేషన్: 'ప్రజలకు మేలు చేసేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సచివాలయ, వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చారు. ప్రజలకు ప్రభుత్వానికి వలంటీర్లు వారధిగా నిలుస్తూ.. అవినీతికి ఆస్కారం లేకుండా లబ్ధిదారులకు పథకాలు అందించడంలో కీలకపాత్ర పోషించారు. వలంటీర్ వ్యవస్థ కొనసాగాలంటే సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఉండాలి' అని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. నగరంలోని తపోవనంలో ఉన్న వీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర అవార్డులను వలంటీర్లకు ప్రదానం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీలు దోపిడీ చేశాయన్నారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారులకు మేలు జరిగేలా జగనన్న ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. తాను నాలుగుసార్లు ఎంపీగా పని చేశానని, కానీ ఇలా ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రజలకు సేవలందిస్తున్న వలంటీర్లపై టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ గతంలో చేసిన అనుచిత వ్యాఖ్యలను ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రజల అభిమానం చూరగొంటున్న వలంటీర్లను హ్యూమన్ ట్రాఫికింగ్ చేస్తున్నారని పవన్ కళ్యాణ్ మాట్లాడటం దారుణమన్నారు. 14 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు వలంటీర్లు మూటలు మోసేవాళ్లని, మగవాళ్లు ఇంట్లో లేని సమయంలో తలుపులు తడుతుంటారని దిగజారుడు వ్యాఖ్యలు చేశారన్నారు.

గెలుపే లక్ష్యంగా ముందుకెళ్దాం..

గత టీడీపీ ప్రభుత్వం, ప్రస్తుత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఒకటే బడ్జెట్ ఉందని, కానీ ఇప్పుడు అమలవుతున్న పథకాలు చంద్రబాబు పాలనలో ఎందుక అమలు కాలేదని ప్రశ్నించారు. నియోజకవర్గంలో రూ.2,304 కోట్లతో సంక్షేమం, రూ.1,045 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. జగనన్న నాయకత్వంలో ప్రజలకు జరిగిన మంచి, గత టీడీపీ పాలనలో జరిగిన దుశ్చర్య, మోసాలను ప్రజలకు వివరించాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. ఎన్నికలకు సమయం దగ్గరల్లోనే ఉందని.. వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

వలంటీర్ల సేవలు భేష్..

గత టీడీపీ ప్రభుత్వంలో నగరంలోని అలజడి వాతావరణం ఉండేదని, వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించడంలో ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని మేయర్ వసీం పేర్కొన్నారు. రూ.వేల కోట్లు ప్రజలకు అందించడంలో వలంటీర్లు కీలకపాత్ర పోషించారన్నారు. డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య మాట్లాడుతూ.. వలంటీర్ పేరు వింటేనే ప్రతిపక్షాల్లో వణుకు పుడుతోందన్నారు. రానున్న ఎన్నికల్లో అర్జునుడికి తోడుగా నిలబడి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించుకుందామన్నారు. 25 సంక్షేమ పథకాల అమలులో వలంటీర్ల పాత్ర కీలకమని తెలియజేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ శ్రీహరిబాబు, కార్పొరేటర్లు శేఖర్‌బాబు, చంద్రలేఖ, సుమతి, సుజాత, దుర్గాదేవి, సంపంగి రామాంజనేయులు, అనిల్‌కుమార్ రెడ్డి, కమల్‌భూషణ్, ఎంపీపీ వరలక్ష్మి, సర్పంచులు ఉదయ్, ఆశాబీ, ఉప సర్పంచ్ సుమిత్ర, పార్టీ నగరాధ్యక్షుడు చింతా సోమశేఖర్ రెడ్డి, జేసీఎస్ జిల్లా కో–ఆర్డినేటర్ వెన్నం శివరామిరెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఉమ్మడి మదన్‌మోహన్ రెడ్డి, నాయకులు నాగేంద్ర, మధు, రామచంద్ర, శుకూర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో గౌరవం పెంచారు



వలంటీర్‌గా మొదట్లో నాకు అవకాశం రాలేదు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చొరవతో వలంటీర్‌గా నాలుగేళ్లుగా సేవలందిస్తున్నా. అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. పింఛన్, అమ్మఒడి, చేయూత, తదితర పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందుతూ చాలా మంచి పని చేస్తున్నావమ్మా అంటూ వారు చెబుతుంటే అంతకన్నా ఆనందం ఏం కావాలి. ముఖ్యంగా అవ్వాతాతలకు ఉదయాన్నే పింఛన్ అందించడం మరువలేను. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకువచ్చిన వలంటీర్ వ్యవస్థ ద్వారా మాకు ప్రజల్లో ప్రత్యేక గౌరవం లభిస్తోంది.

– షఫీన్ (55వ సచివాలయం వలంటీర్)

హామీలన్నీ నెరవేర్చాం





ఆత్మకూరు: వలంటీర్ రవికుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, **రాప్తాడురూరల్:** కార్యక్రమానికి హాజరైన వలంటీర్లు

- అభివృద్ధి జరగాలంటే వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాలి
- వలంటీర్లకు వందనంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

ఆత్మకూరు: 'ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ సీఎం జగనన్న నెరవేర్చారు. నవరత్నాల్లోని పథకాలను అర్హులందరికీ అందజేయడం జరిగింది. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు పేరు చెబితే ఒక్క పథకం అయినా ప్రజలకు గుర్తుకు వస్తుందా? అవినీతీ తప్ప అభివృద్ధి చేయని మనిషి చంద్రబాబు అని' ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం ఆత్మకూరులో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేశారు. వైఎస్సార్‌సీపీ యూత్ కన్వీనర్ కొండారెడ్డి, సద్దికూటి శివారెడ్డి ఆధ్వర్యంలో పెత్త ఎత్తున బైక్ ర్యాలీ చేపట్టారు. ఎమ్మెల్యేను భుజాలపై ఎత్తుకుని పూలు చల్లుతూ డప్పుచప్పుళ్ల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం సీఎం జగనన్న చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

అభివృద్ధి గర్వంగా చెప్పుకుంటున్నాం

నియోజకవర్గ వ్యాప్తంగా చేసిన అభివృద్ధి గర్వంగా చెప్పుకుంటున్నామని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తెలిపారు. దశాబ్దాల కాలంగా ఉన్న నీటి సమస్యకు పీఏబీఆర్ డ్యాం నుంచి ప్రత్యేక పైప్‌లైన్ల ద్వారా శాశ్వత నీటి పరిష్కారానికి మార్గం చూపామన్నారు. మండలంలోని గోరిదిండ్ల, తోపుదుర్తి గ్రామాలకు మరో వారం రోజుల్లో నూతన సబ్‌స్టేషన్ల నిర్మాణాలకు భూమి పూజ చేస్తామని తెలిపారు. తోపుదుర్తి రిజర్వాయర్ పనులను త్వరలోనే చేపడుతామని వెల్లడించారు. మండలంలో సోలార్ ప్లాంట్‌కు జీఓ తీసుకువచ్చామని.. ఇందుకు భూములు కూడా సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రానికి చంద్రబాబు, నియోజకవర్గానికి సునీత చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఆరోపించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ దామోదర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ హేమలత, కన్వీనర్ లక్ష్మీనరసింహులు, యూత్ కన్వీనర్ కొండారెడ్డి, వైస్ ఎంపీపీలు నీలిమ, విజయ్, సర్పంచులు లక్ష్మీనారాయణరెడ్డి, ఎర్రిస్వామి, ఓబులేష్, నాగరత్నమ్మ, మాజీ జెడ్పీటీసీ మధు, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ తైదుల శివారెడ్డి, నాయకులు వెంకట్రాముడు, మల్లన్న, ఈశ్వరరెడ్డి, వాసుదేవరెడ్డి, నాగరాజు, వన్నూరప్ప, గోపాల్‌రెడ్డి, సద్దికూటి శివారెడ్డి, అతిక్‌రెడ్డి, తరుణ్, వేణు, వెంకట్రామిరెడ్డి, ఎర్రిస్వామి, నరసింహ, ముత్యాలరెడ్డి, ప్రసాద్, ఓబా టైలర్ వెంకటేష్, శ్రీరామ్, మురళి పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు అండగా నిలవండి

రాప్తాడురూరల్: సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన ప్రతి కుటుంబమూ రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం అనంతపురం రూరల్ మండలానికి చెందిన వలంటీర్ల అభినందన సభ నగర శివారులోని జాతీయ రహదారి పక్కన ఆర్కే ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగనన్న మాట్లాడే ప్రతిమాటా అక్షరసత్యం అన్నారు. చంద్రబాబు పేదల కోసం చేసినట్టుగా చెప్పుకోవడానికి ఏమీ లేవన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో 50 వేల మందికి పింఛన్లు, 70 వేల మందికి ఆసరా, 80 వేల మందికి సున్నావడ్డీ, 17 వేల ఇళ్ల పట్టాలు, 35 వేల మందికి అమ్మ ఒడి ఇచ్చామన్నారు. చంద్రబాబు ఉన్నంత కాలమూ సచివాలయం అంటే అమరావతిలో ఉండేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన తర్వాత ప్రతి గ్రామానికీ సచివాలయాన్ని తీసుకొచ్చారన్నారు. రూరల్ మండలంలో వివిధ పంచాయతీలకు ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేస్తూ పీఏబీఆర్ డ్యాం నుంచి నేరుగా తుంగభద్ర జలాలు తీసుకొస్తున్నామన్నారు. రూ.117 కోట్లతో పైపులైన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుజ్జల వరలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు చంద్రకుమార్, మార్కెట్‌యార్డ్ చైర్మన్ గోపాల్‌రెడ్డి, పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి నాగేశ్వరరెడ్డి, మండల కన్వీనర్ గోవిందరెడ్డి, ట్రేడ్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బండి పవన్, ఏఓ వెంకటా చలపతి, సర్పంచులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పైప్‌లైన్ లీకేజీ పరిశీలన



పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న మేయర్ వసీం

అనంతపురం కార్పొరేషన్: హంసపల్లి వద్ద దెబ్బతిన్న పైప్‌లైన్‌ను మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి గురువారం అర్ధరాత్రి 1 గంట సమయంలో పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ ఎస్ఈ రామమోహన్ రెడ్డి, తదితరులను ఆదేశించారు. అదే విధంగా నీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలన్నారు. అవసరమైతే ప్రత్యామ్నాయంగా ట్యాంకుల ద్వారా నీటి సరఫరా జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అనిల్‌కుమార్ రెడ్డి, ఈఈ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పైప్‌లైన్ మరమ్మతులు

అనంతపురం కార్పొరేషన్: నగర ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా పాలకవర్గం ప్రత్యేక చర్యలు తీసుకుంది. ఈనెల 22న హంసపల్లి వద్ద పైప్‌లైన్ లీకేజీ ఏర్పడ్డ విషయం విదితమే. ఎమ్మెల్యే, మేయర్ ఆదేశాలతో అదే రోజు రాత్రి నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకూ మరమ్మతులు చేసేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. పంపింగ్ మొదలు చేశామని, నీటి సరఫరాగా యథావిధిగా కొనసాగేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఈ రామమోహన్ రెడ్డి పేర్కొన్నారు.

కానిస్టేబుళ్లకు ఘన సన్మానం



ఎస్ఐ ఉద్యోగాలు సాధించిన కానిస్టేబుళ్లను అభినందిస్తున్న ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

అనంతపురం: జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లలో కానిస్టేబుళ్లుగా పని చేస్తూ ఎస్ఐ ఉద్యోగాలు సాధించిన నలుగురు పోలీసులు రిలీవ్ అయ్యారు. ఎస్ఐ శిక్షణకు వెళ్తున్న వీరిని ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సన్మానించారు. బుక్కరాయ సముద్రం మండలం రేగడి కొత్తూరుకు చెందిన వి.మణికంఠేశ్వర రెడ్డి ప్రస్తుతం జిల్లా పోలీస్ సైబర్ విభాగంలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నారు. కర్నూలు జిల్లా రామాపురంకు చెందిన జి.సూర్య నారాయణ రెడ్డి జిల్లాలోని గుమ్మఘట్ట పోలీసు స్టేషన్‌లో, పెద్దపప్పూరు మండలం యక్కలూరుకు చెందిన పి.శ్రావణి గుత్తి పోలీసు స్టేషన్‌లో, శింగనమల మండలం నాగులగుడ్డం తండాకు చెందిన వెంకటలక్ష్మి అనంతపురం నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నారు. వీరంతా ఇటీవల ఎస్ఐ ఉద్యోగాలు సాధించారు. కార్యక్రమంలో ఎస్పీ సీఐ జాకీర్ హుస్సేన్, సైబర్ విభాగం సీఐ షేక్ జాకీర్ పాల్గొన్నారు.

చంద్రబాబు పాలనంతా అవినీతే

- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం రూరల్: రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం రాజీవ్‌కాలనీ పంచాయతీలో ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుంటే ప్రతిపక్ష నాయకులు ఓర్చుకోలేకపోతున్నారని మండిపడ్డారు. పేదలకు మంచి చేస్తున్న ప్రభుత్వంపై టీడీపీ నాయకులు, ఎల్లో మీడియా బురద జల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు పాలనంతా అవినీతి, మోసమే అన్నారు. 2014 ఎన్నికల సమయంలో అనేక హమీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రజలను ఏ విధంగా మోసం చేశారో అందరికీ తెలుసన్నారు. టీడీపీ, జనసేన ఇంకా ఎన్ని పార్టీలు జత కట్టి వచ్చినా వైఎస్సార్‌సీపీ విజయం తథ్యం అన్నారు. అనంతపురం నగరానికి దీటుగా నియోజకవర్గ పరిధిలోని పంచాయతీలను అన్ని విధాలా అభివృద్ధి చేశామన్నారు. నాలుగు పంచాయతీల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయడంతో పాటు అన్ని మౌలిక వసతులు కల్పించామన్నారు. గత పాలకులు రాజీవ్‌కాలనీ పంచాయతీ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు. పంచాయతీని దత్తత తీసుకున్నానని చెప్పిన మాజీ ప్రజాప్రతినిధి మాటలకు మాత్రమే పరిమితమయ్యారన్నారు. నగరం నుంచి కాలనీకి వచ్చే రహదారిలో వంతెన నిర్మించడంతో పాటు పంచాయతీలోని అన్ని కాలనీల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయడంతో పాటు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామన్నారు. కార్యక్రమంలో మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతీ సాహిత్య, సర్పంచ్ ఆశాబీ, ఎంపీపీ వరలక్ష్మి, ఎంపీటీసీ శృతి, జేసీఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ రూరల్ క్లస్టర్ ఇన్‌చార్జ్ హుస్సేన్, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్‌గౌడ్, వైఎస్సార్‌సీపీ నాయకులు అంజి, రహీమ్, దొలా పాల్గొన్నారు.



రాజీవ్ కాలనీలో పథకాల లబ్ధిపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

గంటల వ్యవధిలోనే చైన్ స్నాచింగ్ కేసు ఛేదింపు

అనంతపురం: నగరంలో చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన ఇద్దరిని కేవలం 6 గంటల్లోపే పోలీసులు అరెస్ట్ చేశారు. రూ.3.60లక్షల విలువ చేసే 6 తులాల రెండు బంగారు చైన్లను స్వాధీనం చేసుకున్నారు. వివరాలను ఎస్పీ అన్బురాజన్ వెల్లడించారు. అనంతపురంలోని రెండో రోడ్డుకు చెందిన యశ్వంత్, జొన్న శ్రావణి ఇద్దరూ అప్పులు చేశారు. ఈ అప్పులు తీర్చుకునేందుకు వారు నివాసముంటున్న అపార్ట్‌మెంట్‌లోని గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉంటున్న వృద్ధురాలి మెడలో బంగారు గొలుసులను అపహరించాలని పథకం వేశారు. ఇందులో భాగంగా గురువారం మధ్యాహ్నం 1.30 గంటలకు ఇంటి ఎదుట నిద్రిస్తున్న వృద్ధురాలిని గమనించిన శ్రావణి వెంటనే యశ్వంత్‌ను అప్రమత్తం చేసింది. దీంతో యశ్వంత్ నల్లని బుర్ఖా ధరించి అపార్ట్‌మెంట్‌లో ఉన్న లిఫ్ట్ నుంచి కిందకు వచ్చి వృద్ధురాలి ఇంట్లో నుంచి ఎవరూ బయటకు రాకుండా తలుపునకు గడియ పెట్టాడు. నిద్రిస్తున్న వృద్ధురాలి మెడలోని రెండు బంగారు గొలుసులు లాక్కొని అపార్ట్‌మెంట్ మెట్ల ద్వారా పైకి వెళ్లిపోయాడు. ఘటనను తీవ్రంగా పరిగణించిన ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు సీఐలు ధరణికిషోర్, ప్రతాపరెడ్డి, సీసీఎస్ సీఐ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్ బృందాలుగా విడిపోయి దర్యాప్తు వేగవంతం చేశారు. 6 గంటల వ్యవధిలోనే నిందితులను గుర్తించి నగరంలోని ఎంఎంహెచ్ అపార్ట్‌మెంట్ వద్ద అరెస్ట్ చేశారు. వీరి నుంచి రెండు బంగారు చైన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేశారు.

జగనన్న పాలన దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

రాప్తాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజా రంజక పాలన సాగిస్తున్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు పసుపుల హేమావతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జూటూరు శేఖర్‌తో కలిసి ఎం.చెర్లోపల్లిలో సచివాలయం, జి.కొత్తపల్లిలో గోడౌన్‌ను ప్రారంభించారు. మధ్యాహ్నం గాండ్లపర్తిలో గ్రామ సచివాలయం, పాలచెర్లలో సచివాలయాన్ని ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. నాటి ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్రలో ప్రజలకు ఏదైతే మాట ఇచ్చారో దానికి కట్టుబడి అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారని తెలిపారు. లక్షా 40 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. నవరత్నాల్లోని పథకాలతో ప్రతి గడపలో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలని కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే రైతు సంక్షేమం జరుగుతోందని వెల్లడించారు. గత టీడీపీ పాలనలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప చంద్రబాబు చేసిందేమి లేదన్నారు. మరోసారి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గొర్రెల, మేకల సహకార సొసైటీ చైర్మన్ పసుపుల నరసింహ గౌడ్, వైస్ ఎంపీపీ బోయ రామాంజనేయులు, ఎంపీడీఓ గీతావాణి, బుక్కచెర్ల సొసైటీ అధ్యక్షుడు కుర్లపల్లయ్య, మండల ఎన్నికల ఇన్‌చార్జి చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి, బీసీ సెల్ నాయకులు పసుపుల ఆది, చిత్రా వెంకటేష్, సర్పంచులు చంద్రకళ, ఎంపీటీసీలు లక్ష్మీదేవి, రాముడు, నారాయణ్మ, సొసైటీ సీఈఓ బ్యాళ్ల నారాయణ, నరసప్ప, కృష్ణా రెడ్డి, నాయకులు చిన్న క్రిష్టా రెడ్డి, బాల కృష్ణ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, డోక్కా రామచంద్ర, రామచంద్రా రెడ్డి, బుడగ నాగరాజు, మధుసూధన్ రెడ్డి, బుల్లే రామకృష్ణ, సదానంద రెడ్డి, బండి శ్రీనివాసులు, బిల్లే అభిలాష పాల్గొన్నారు.



జి.కొత్తపల్లిలో గోడౌన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

నేడు కోటంకలో రథోత్సవం

గార్లదిన్నె: మండలంలోని కోటంక కొండల్లో వెలసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశారు. రథోత్సవానికి జిల్లా నలుమూలల నుంచే కాక ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలిరానుండడంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పటిష్ట ఏర్పాట్లు చేశారు.

అనంత యువతికి రాష్ట్రస్థాయి బహుమతి

అనంతపురం కల్చరల్: నెహ్రూ యువకేంద్రం ద్వారా మై భారత్–వికసిత భారత్ 2047 డిక్లరేషన్ రాష్ట్రస్థాయి పోటీల్లో అనంతకు చెందిన చిత్ర వెన్నెల అద్భుత ప్రతిభ కనపరచి మూడవ స్థానం దక్కించుకుంది. శుక్రవారం గుంటూరులో జరిగిన కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర డైరెక్టర్ ఏఆర్ విజయరావు చేతుల మీదుగా రూ.25 వేల నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందుకుంది. జిల్లా ఎన్‌వైకే డీడీఓ శ్రీనివాసులు అనంత ఖ్యాతిని చాటిన వెన్నెలను అభినందించారు. జిల్లా స్థాయిలో ప్రథమ విజేతగా నిలించిందని తెలిపారు. 2047 సంవత్సరానికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలంటే యువత అన్ని రంగాల్లో చురుగ్గా పాల్గొనాలన్నది పోటీల ఉద్దేశ్యమన్నారు. నెహ్రూ యువకేంద్రం ద్వారా మరింత మంది యువతీ యువకులను మంచి ఉపన్యాసకులుగా తీర్చిదిద్దుతామన్నారు.

చదువుతోనే జీవితానికి మలుపు



అదనపు ఎస్పీ హనుమంతును సన్మానిస్తున్న ఐఎంఎం ఇమాం తదితరులు

అనంతపురం సిటీ: క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే జీవితంలో రాణించగలరు. అప్పుడే సమాజంలో గౌరవ మర్యాదలు లభిస్తాయని పలువురు వక్తలు తెలిపారు. అనంతపురం అదనపు ఎస్పీగా పని చేస్తూ విజయవాడకు బదిలీ అయిన హనుమంతును జిల్లా పరిషత్ ఆవరణలోని డీపీఆర్‌సీలో ఐఎంఎం, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. అదనపు ఎస్పీ హనుమంతు పేద కుటుంబంలో పుట్టి, పట్టుదలతో చదివి ఉన్నతస్థాయికి ఎదిగారని తెలిపారు. ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుంటే కచ్చితంగా జీవితంలో పైకొస్తారని ఐఎంఎం వ్యవస్థాపక అధ్యక్షుడు మహబూబ్ బాషా పేర్కొన్నారు. అనంతరం అదనపు ఎస్పీ హనుమంతును శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

సంక్షిప్త సమాచారం

విద్యార్థులకు నైపుణ్యాలు అవసరం

రాప్తాడు: ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రతిభా నైపుణ్యాలు, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక తప్పనిసరిగా ఉండాలని బీఎస్ఎన్ఎల్ ఐటీఎస్, ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ షేక్ ముజిబ్ పాషా పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హంపాపురం సమీపంలోని ఎస్వీఐటీ కళాశాల వారు బీఎస్ఎన్ఎల్‌తో ఒప్పందం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బీఎస్ఎన్ఎల్ ఐటీఎస్, ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ షేక్ ముజిబ్ పాషా మాట్లాడారు. ఇంజినీరింగ్ విద్యార్థులు ఎంచుకున్న కోర్సుల్లో బేసిక్ లెవెల్స్ నుంచి కోర్సు పూర్తయ్యే వరకూ పట్టు సాధించాలన్నారు. విద్యార్థులకు భవిష్యత్తు కార్యాచరణ, ఉద్యోగ అవకాశాలపై వివరించారు. కార్యక్రమంలో కళాశాల సీఈఓ ఆనంద్ కుమార్, ఎండీ వెన్నపూస రమాకాంత్ రెడ్డి, ఏఓ వి.వి.శివా రెడ్డి పాల్గొన్నారు.

26న రాష్ట్ర పునః నిర్మాణ పోరాట సభ

అనంతపురం టవర్‌క్లాక్: జూనియర్ కళాశాల మైదానంలో ఈనెల 26న జరగనున్న రాష్ట్ర పునః నిర్మాణ పోరాట సభను జయప్రదం చేయాలని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ కోరారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పోరాట సభ పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ఏపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కేటి శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, జిల్లా అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు దాదా గాంధీ, జిల్లా ఉపాధ్యక్షులు గాజుల వాసు, రవి కృప రామానాయుడు, మామ్, ఫక్రుద్దీన్, అబ్బాస్ పాల్గొన్నారు.

రోస్టర్ పాయింట్లు పాటించలేదు

అనంతపురం: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో గత వీసీ హయాంలో చేపట్టిన అకడమిక్ కన్సల్టెంట్ల నియామకాల్లో రోస్టర్ పాయింట్లు పాటించలేదని ఏఐఎస్ఎఫ్ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఎస్కేయూ వీసీ ప్రొఫెసర్ కే.హుస్సేన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. రోస్టర్ పాయింట్లు పాటించక పోవడంతో కొన్ని విభాగాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అన్యాయం జరిగిందన్నారు. జీవో నంబర్ 110ను అమలు చేసి నూతన నోటిఫికేషన్ జారీ చేయాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వి.జాన్సన్‌బాబు, నగర అధ్యక్ష, కార్యదర్శులు మంజునాథ్, ఉమా మహేష్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సేవా దృక్పథం అలవర్చుకోండి



వైద్యురాలికి సర్టిఫికెట్ అందజేస్తున్న ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ ఎస్వీకే ప్రసాదరెడ్డి

అనంతపురం మెడికల్: వైద్య వృత్తి ఎంతో గౌరవ ప్రదమైనది. ప్రతి ఒక్కరూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ ఎస్వీకే ప్రసాద రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ప్రభుత్వ వైద్య కళాశాలలో పీజీ, హౌస్‌సర్జన్ పూర్తి చేసుకున్న వైద్యులకు వృత్తిలో విలువలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వైద్య వృత్తిలో విలువలపై వైద్యులతో డాక్టర్ ఎస్వీకే ప్రసాదరెడ్డి ప్రమాణం చేయించారు. అనంతరం వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే సేవా దృక్పథం అలవర్చుకోవాలన్నారు. వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాణిక్య రావు, ప్రభుత్వ సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ.. పీజీ విద్యార్థులు సూపర్ స్పెషాలిటీ విద్యను అభ్యసించి అనంతపురం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో వైద్య సేవలందించడానికి సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో వైద్య కళాశాల అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ షారోన్ సోనియా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

3న జలకవనం కవితా వేదిక

అనంతపురం కల్చరల్: తాగునీరు, సాగునీరు కష్టాలు, వాటి పరిష్కార మార్గాలను కవిత్వం ద్వారా చైతన్యం తీసుకొచ్చేందుకు సాహితీ స్రవంతి జలకవనం పేరుతో కవితా సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి డాక్టర్ ప్రగతి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మార్చి 3న పెనుగొండ గగన్ మహల్ వేదికగా సాగే సమ్మేళనంలో కవులెవరైనా తమ కవితలను వినిపించవచ్చన్నారు. జలకవనంలో చదివిన కవితలన్నింటినీ త్వరలో ఓ సంకలనంగా కూడా తీసుకొస్తామన్నారు. అలాగే కవులకు ప్రశంసాపత్రాలు అందిస్తామని తెఇలపారు. ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవడానికి 9491355200, 9441508510 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

బీజేపీకి గుణపాఠం చెబుదాం

అనంతపురం అర్బన్: రైతు ఉద్యమంపై దమనకాండకు పాల్పడిన బీజేపీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వామపక్ష పార్టీల కార్మిక, రైతు సంఘాల నాయకులు అన్నారు. మోదీ నిరంకుశ పాలనకు ప్రజలు చమరగీతం పాడాలని పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద వామపక్ష కార్మిక, రైతు సంఘాల నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ, సీఐటీయూ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజారెడ్డి, నాగేంద్రకుమార్, చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడారు. ఢిల్లీలో రైతు ఉద్యమంపై పోలీసులు జరిపిన దాడిలో యువ రైతు శుభకరణ్‌సింగ్ మరణించారన్నారు. బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన రీతిలో గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు నాగమణి, నాయకులు నాగభూషణం, వెంకటనారాయణ, వరలక్ష్మి, రాజేశ్‌గౌడ్, మల్లికార్జున పాల్గొన్నారు.

ఎస్కే డిగ్రీ కళాశాలలకు 'నాక్–ఏ' గ్రేడ్ గుర్తింపు

అనంతపురం ఎడ్యుకేషన్: నగరంలోని ఎస్వీ డిగ్రీ, పీజీ కళాశాల 'నాక్–ఏ' గ్రేడ్ గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ సి.సోమశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. కళాశాలను 1999లో స్థాపించామన్నారు. విలువలతో కూడిన నాణ్యమైన బోధన అందిస్తున్నామని తెలిపారు. ఉద్యోగ సాధనకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతిష్టాత్మకమైన 'నాక్–ఏ' గ్రేడ్ గుర్తింపు పొందడంతో ఉపాధ్యక్షుడు సి.చక్రధర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మధుసూదన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

బహిరంగ ప్రకటన

యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా కక్షిదారులైన 1) గౌరం శ్యామలమ్మ భర్త లేట్ గౌరం నారాయణరెడ్డి 2) గౌరం యోగేంద్ర తండ్రి లేట్ నారాయణరెడ్డి 3) పి. చిన్మయీ భర్త పి. కేశవరెడ్డి 4) గౌరం గంగాధరరెడ్డి తండ్రి రామక్రిష్ణారెడ్డి, డి.నెం. 1-530, రుద్రంపేట, అనంతపురము టౌన్ అనువారు కె.వి. కన్‌స్ట్రక్షన్స్ దాని ప్రొప్రైటర్ కె. వరుణ్‌కుమార్ అను అతనితో Development Agreement-cum G.P.A. No. 13884/2019 Dt. 17-12-2019 వ ఒప్పందం కుదుర్చుకొని ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని అభివృద్ధి పరచి "Classic Homes" అను పేరిట ఇండిపెండెంట్ హౌసెస్ నందు సదరు డెవలపర్‌కి 55% యాభై ఐదు శాతం ల్యాండ్ ఓనర్స్ అయిన నా కక్షిదారులకు కలసి 45% ప్రకారం ఏర్పాటు చేసుకొని అభివృద్ధి చేయుటకు ఏర్పాటు చేయడం అయినది. ల్యాండ్ ఓనర్స్‌కు ఫ్లాట్స్ 1, 2, 3, 9, 10, 11, 16, 17, 18, 26, 27, 29, 30, 32A, 32B, మరియు డెవలపర్స్ అయిన కె. వరుణ్ కుమార్‌కు ఫ్లాట్స్ 4, 5, 6, 7, 8, 12, 13, 14, 15, 19, 20, 21, 22, 23, 24, 25, 28 మరియు 31A & 31B అలాట్ చేసుకొనడం అయినది. అదే విధముగా కె. వరుణ్‌కుమార్ ఫ్లాట్స్‌ను కొన్న వారికి కె. వరుణ్‌కుమారే రిజిస్ట్రేషన్ చేయించుటకు GPA ద్వారా అధికారం ఇచ్చి ఉండిరి. కాని సదరు కె. వరుణ్‌కుమార్ పై తెలిపిన అగ్రిమెంట్ ప్రకారం డెవలప్‌మెంట్ చేయకపోవడం వలన అతనికి అలాట్ చేయబడిన 4,8,12,13,15,19 ఫ్లాట్స్‌కు ఇవ్వబడిన GPA ను ఇందుమూలముగా రద్దు పరచడమైనది. కావున యావన్మందికి తెలియజేయడం ఏమనగా ప్లాట్ నెంబర్లు 4,8,12,13,15,19 లను ఎవరైనా కొన్న యెడల అది చెల్లనేరవు. అట్టి ప్లాట్లు అమ్మినవారు, కొన్నవారిపై సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొనబడును అని హెచ్చరిస్తూ తెలియపరచడమైనది.

షెడ్యూలు

Property situated within Ananthapuramu RD and Ananthapuramu S.R.D. within the Kakkalapalli Village and Rudrampeta Panchayath Limits.

Babu	Vivaram	Sy.Nos	A.C.		A.C.	H.S.
Govt.	Dry	72/1A	0.97	in this	0.60	0.243
Govt.	Dry	72/1A	0.97	in this	0.37	0.149
Govt.	Dry	36/1G	0.14	Full	0.14	0.057
					1.11	

Bounded by : East : 30 Feet wide Road; **West :** Others Land, **North :** Skandashi Venture Plots, 30 feet existing wide Road and others plots after to bypass Road; **South :** Obi Reddy Land. In between one acre eleven cents or 5372.4 sq.yards

J. CHITTARANJAN, Advocate, ANANTHAPURAMU. Cell : 9440222366